తిరుపతి వేంకటేశ్వర కర్ణామృతము



శ్రీ

తిరుపతి వెంకటేశ్వర కర్ణామృతము.

ఇది

శ్రీ విజయనగరవాస్తవ్యుండగు సోమయాజుల
సూరిదాసకవిచే రచియింపబడి

శ్రీ కొంతుజగన్నాథరాయని ప్రోత్సాహమున

తిరుపతి బృందకీనిలయముద్రాక్షరశాలయందు ముద్రింపించి

ప్రచురింపబడియె.

1920.

—

మొదటికూర్పు 500 ప్రతులు.


దీని వెల 0-4-0.

—

గ్రంథప్రోత్సాహకర్త-రాతుజగన్నాధరాయుడు.



గ్రంథకర్త సోమరాజుల-సూరిదాసకవి.





శ్రీ

తిరుపతి వెంకటేశ్వర కర్ణామృతము.

ఇది

శ్రీ విజయనగరవాస్తవ్యుండగు సోమయాజుల

సూరిదాసకవిచే రచియింపబడి

శ్రీ రా॥ జగన్నాధరాయని ప్రోత్సాహమున

తిరుపతి పుండరీకనిలయ ముద్రాక్షరశాలయందు ముద్రింపించి

ప్రచురింపబడియె.

1920.

మొదటికూర్పు 500 ప్రతులు.

దీనివెల 0-4-0.

శ్రీ
వెంకటేశ్వరాయనమః.



ఉపోద్ఘాతము.

సుజనులారా,

ఈ గ్రంథమున కేవలము భక్తిరసము సేవింపుచు సచ్చటస్ఫుట ప్రార్థనాపూర్వకముగా లోకవ్యవహారములును కలికాలమహిమలును శరీరతత్వమును భారత, భాగవత, రామాయణముల సత్కథలును భజనపరుల కుపయోగించునట్లు కొన్ని కృతులును దీన సమర్పబడి యుండుటచేత శతకముగా వ్రాయదలచి నూరు సీసపద్యములు వ్రాసి పిమ్మట మరికొన్ని వృత్తములు కీర్తనలు పెంపుచేసి వ్రాసి యమర్చిన లన దీనికి శ్రీ తిరుపతి వెంకటేశ్వర కర్ణామృతమని నామమిడితిని. ఎందరో మహానుభావులని వచించునట్లుగ దీనికి మేర లేదు గాన సజ్జనులు భగవంతుని సచ్చరిత్రము గావున దోషముల త్యజించి, నిత్యము ప్రాతఃకాలమునందును సాయంసమయమునను భక్తిపూర్వకముగ పఠించుచుండెదరని ప్రార్థించుచున్నాను. ఈ పొత్తము శ్రీ రాజా-జగన్నాధరావుగారి ప్రోత్సాహముచేత రచింపబడి వారిచేతనే తిరుపతి శ్రీవెంకటేశ్వరసాన్నిధ్యమున నివేదింపబడినవి. హరిజీవితచరిత్రము కూడ ముద్రింపబడి భగవంతునకు నివేదింపబడినది.

ఇట్లు విన్నవించు సుజనవిధేయుడు,

సోమయాజుల-సూరిబాసకవి విజయనగరము.

శ్రీ అలివేలమంగాసమేత వెంకటరమణ పరబ్రహ్మణేనమః.

శ్రీ తిరుపతివెంకటేశ్వర కర్ణామృతము.

ఇష్టదేవతాప్రార్థనము.

ఉ॥ శ్రీయలివేలమంగసతి చిత్తసరోజమునందుభృంగమై । హాయి
గదూలితప్రసము నందిభ్రమర్ణగోనిసోలిమత్తత । బాయగ
లేకయాయనికి పావనమంచునుపన్వళించునీ మాయనెరుంగ
జాలమిక మమ్మెటుప్రోచెదో వెంకటేశ్వరా॥

శా॥ లంకాపట్టణవీధికేగజలధిన్ లంఘించిధైర్యంబుతో । లంకన్
శోధనజేసిలంకిణినినిర్లక్ష్యంబుగాద్రుంచియా। వంకన్ సీతనిశాచ
రాంగనలతో। వాదించుచుండంగబల్। పొంకంబాప్పగజెట్టు
నుండిదిగవే పుణ్యాత్మకాపావనీ॥

చ॥ హరహరపార్వతీశత్రిపు రాసురనాసపరాత్పరాధరా । మర
సురయక్షకిన్నరసమాజప్రపూజితపాదపద్మకం। కరభవనాశయీా
శపష కంధరసుందరమస్తధాంతకా । పరగతినిచ్చిప్రోవునను
భక్తవశంకరశ్రీశుభంకరా॥

సీ॥ రాతువంశాంబుధి రాకాసుధాంశుడు శ్రీజగన్నాధుడు చె
ప్పెనిట్లు। పొత్తమువ్రాసిన ముందుగనేదాని ప్రకటనచేయిం
చి పైనమగుచు । తిరుపతిపురికేగి తీర్థంబులనుగొల్చి శ్రీవెంక
టేశ్వరు సేవలంది । కర్ణామృతమునాదు కథయానుజతచేసి
సన్నిధినర్పించి సంతసమున॥

గీ॥ బయలు వెడలుదమటనుండి భక్తిమెరయ।
సూరివర భూసురాగ్రణి సుజనహితుడ।
సహజకవితమమిూరగ జరుగుఘనుడ।
సోమయాజులకులభూష సూరిదాస॥

చ॥ అనిననుజేరిపొత్తమిప్ప డందముచిల్కగభక్తియొల్కగ౯। పని
వడిబ్రాయుమంచునను పజ్జనుజేర్చియుహెచ్చరింపభ। క్తినిగో
నిబ్రాసిబల్కితిని తేటతెనుంగువతెల్లమాగతి౯। ఘనుడగు
వెంకటేశ్వరుని గానముగావునసాహసించితి౯॥

ఉ॥ ధాత్రినితల్లిదండ్రులకు తప్పమరెవ్వరువేల్పులంచుసత్। పాత్రత
వెంకటేశ్వరుని పావనలీలలుబ్రాపిపొత్తము౯। మూత్రపురీష
ముల్ గొనుచు మోసినతల్లికినాదుతండ్రికి౯। క్షేత్రములోన
నీకృతిని క్షేమముగానిడియప్పదీర్చితి౯॥

కవివంశావళి.

సీసమాలిక॥ సోమయాజులవంశ సూర్యప్రకాశాఖ్య పండితుడ
త్యంత భక్తుడతడు। పార్థివపూజను బరగుచునిత్యము
భూసురాగ్రణులతోఁ పొందియుండు। నతనిజ్యేష్ఠతనయు
డలరుచుపౌరాణ, పండితుడనఖ్యాతి వడసిధరను। సో
మయాజులవంశ సోమశేఖరుడని ప్రజలెల్లముదమున
బల్కుచుండ। సత్కథల్ వినిపించి సరసతమిూరెసి వా
గ్జాలమునప్రజల౯ వశ్యపరచి। సతిసుతహితులతోఁస
ద్గృహస్థుడగుచు నంటియుంటకయుండినతివమిన్న। శ్రీ
సుభద్రాంబయు సేవలుసేయగ సుతలనుశ్రేష్ఠులౌ

సుతులవడసి। షష్టివత్సరములు సరిపుచ్చిదివికేగ సజ్జ
నులెల్లరు సన్నుతింప॥

గీ॥ నట్టినాతల్లిదండ్రుల కధికభక్తి।
మీరహాత్తముకృతినిచ్చి మేలుగొంటి।
పుత్రికయుపుత్రుడునుహార్తి పొందిగొలువ।
సూరిదాసాఖ్యుడనునేను సుజనులార॥

శ్రీ గురుస్తుతి.

సీ॥ అజ్జాడగ్రామమం దగ్రజన్ములయింట నాదిభట్లకులాబ్ధి నవత
రించి। సంగీతసాహిత్య సకలవిద్యలయందు సహజపాండిత్యం
బు సఫలనించి। సౌందర్యచాతుర్య శాలిద్రావిడ శాఖ
కంతకుకీర్తి జగతిబెంచి। విజయనగరమునన్ విద్యలభోజుడౌ
నానందగజపతి నాశ్రయించి॥

గీ॥ పండితోత్తముడనుపేరు పడసినాడు।
దేవదేవునిసత్కథల్ దెలపినాడు।
దాసనారాయణాఖ్యను దనరినాడు।
అట్టిమద్గురువునుభక్తి నభినుతింతు॥



శ్రీ

వెంకటేశ్వరాయనమః



శ్రీ తిరుపతి వెంకటేశ్వర కణ్ణామృతము.

ప్రారంభము.



సీ॥ శ్రీగురుచరణముల్ సేవించిభక్తిని భూమిజావిభుపాద పూజ
జేసి । పార్వతీశ్వరుపాదపద్మముల్ మదినుంచి మారుతాత్మజు
నునే మరకగొల్చి । విఘ్నేశ్వరునిముందు వినుతించియుఁసల్వ
నాఁతిసరస్వతిఁ నమ్మియుంచి । జననీజనకులనుపనివడిధ్యానించి
సూరిజనంబులస్తుతులొనర్చి॥

గీ॥ వినుడుపల్కెదతిరుపతి వెంకటేశ।
దేవుకణ్ణామృతంబును దెలసినంత।
గణయతిప్రాసములెరుంగ గానబుధులు।

సీ॥ శ్రీయలివేల్మంగ చిత్తసరజభృంగ। పన్నగారితురంగ పాప భంగ। వడ్డికాసులవాడ, వరములిచ్చెడిప్రోడ। యేడుకొండల వాడ విలసుజాడ। నీలనీరదవర్ణ నిఖిలజగత్పూర్ణ। కమలసంభవుకన్న కడుపుమిన్న। శంఖగదాపద్మ చక్రాయుధము లున్న నాల్గుచేతులయన్న నన్నుగన్న॥

గీ॥ తండ్రియిహసుఖంబులకయి తలచిచూస।
పశుచుప్రార్థింపలేపటు భవవినాశ!
పరగతినిగోరిభజియింతు, పరమపురుష।
విమలగిరివాస, తిరుపతి, వెంకటేశ॥

సీ॥ తల్లిదండ్రులుదైవతములంచుదరిజేర నన్యాయమునుచోటనమరి యుండె। రాజాధిరాజుల రచ్చలకేగిన నన్యాయమచ్చట నలరి యుండె। పరగబంధుజనాళి పజ్జకుబోయిన నన్యాయమద్దరినా శ్రయించె। చెపిచెలికాండ్రనే జేరబోవుదనన్న నన్యాయమా ప్రక్క నవతరించె॥

గీ॥ నింకనెచ్చోటనుండుదు నిలనునేను।
నాల్గుప్రక్కలనిండె నన్యాయమికను।
నీదుశరణము వేడితి నిజముగాను।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ అన్నదమ్ములటంచు మన్ననజేసిన దాయమిమ్మనివెంట దరము చుందు। రక్కసెల్లెండ్రంచు నాదరమునబోవ ధనవిహీనుడటంచు తన్నుచుందు। రాలుబిడ్డలటంచు నక్కునజేర్చిన నడలునా

నెమలంచు నమలుచుంద్రు। మేనమామలటంచు మేతకుబో
యిన ముండడాయనుచును మొట్టుచుందు॥

గీ॥ రింక నెవ్వరిజేరుదు నిపుడు నేను।
దిక్కు నీవొక్కరుడవని తెలసినాను।
నరులనృపులనుబంధుల నమ్మబోను।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ పరనిందకా దాత్మప్రస్తుతియును కాదు జరుగుచున్నది నీవె
యెరుగవా కొ। సూర్యచంద్రాదులు జోడునేత్రములచే జగ
మెల్లనీక్షించు జాణవీవు। పిల్లికన్నులువమూని పీల్చుచు మత్స్యర
ముల్ జను లెల్లచూడ చేరనెకు నూకి। దేవుడెవ్వడటంచు కా
వరమును నాపు మంటిమి దుష్కృతు లుప్పొంగుచుందు॥

గీ॥ నష్టినరులను బ్రోవనీకరుదుబిరుదు।
పతితపావనుడనుకీర్తి పరగునీకు।
నిన్ను జేరకమరియెందు నీడలేదు।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

చ॥ కరులును గుర్రముల్ పసులు గాక మనోహర కామినుల్ మణుల్।
పురములు కోటలు ధనము పుష్పలదోటలు భూవనంబులు।
సురుచిర మైనభోజనము శోభ చెలంగెడు వస్తులుండనీ। చరణము
లేలగొల్వక పలె చాలదెయుందురు వెంకటేశ్వరా॥

సీ॥ నిలువుదోపిడ్వగ నిన్నుదోచగవలె నొకసరిగ్గైనన నా యొంట
లేదు। పాలుపోసిరి వేడుకనీ యూరియాచనవలె నాయొద్ద దమ్మిడీ

పగదు లేదు। కర్పూరచందన కాంచనాక్షతలచే పూజించుట కుకాను పుట్టుబోదు। కుసుమధామము మెడకు గూర్చి వేసెద నన్న। ధనము దాఖలుగాక దండ లేదు॥

గీ॥ విత్తమేమూాలమయ్యెనీ విశ్వమునకు।
లచ్చి లేమిని పాత్రము నిచ్చినీకు।
సకలమర్యాదలనొనర్తు జనగబోకు।
విమలగిరివాస తిరుపతివెంకటేశ॥

సీ॥ ఆపదద్ధారకా యనిముద్దునీపేర కట్టినంతనె ముప్పు కదలిపోదె। దీనశరణ్యా నా దిక్కునీవేయంచు కొప్పొసంగినవ్యాధి కొరతవడదె। సర్వేశ్వరాయంచు సన్నుతిసల్పగ దారిద్ర్యదేవత తరలిపోదె। వెంకటేశ్వరయంచు వేడినిక బిలువగ సంకటంబులు వేగ సమసిపోవె॥

గీ॥ అన్నికల్యాణగుణములనెన్న లేను।
నన్ను బ్రోచిననీకెంతొ వన్నె చెదునె।
అల్పపదవికిమించినిన్నడగబోను।
విమలగిరివాసతిరుపతి వెంకటేశ॥

సీ॥ అడుగడుకుమద్దు లందింతునని యెంచ శక్తిచాలదునోట చదువు లేదు। తేపతేపకునిన్ను దెలసిపాడెదనన్న సంగీతశాస్త్రిము సాగనీదు। మానసపూజలో మగ్నమయ్యెదనన్న కామ క్రోధాదులగాల్చ లేదు। దరిసెనమునుజేసి తరియింతుననిఘెంచ దాపుననుండియే తారసిలదు॥

గీ॥ ఇంక నేరీతిరియింతు నినకు లేశ
త్రోవగన్పించికావవే దురితనాశ।
నీమసద్భక్తినెమ్మది నిలుపుబిరాశ।
విమలగిరివాసతిరుపతి వేంకటేశ॥

సీ॥ నిగమంబులనునీవు నిండియుందువటంచు బలుకవింటినిగాని పఠన లేదు। ఆగమంబులనునీ వమరియుందువటంచు చెప్పఁటే గానివీ క్షింప లేదు। వరపురాణములునిన్ ప్రస్తుతించునటంచు వనుకొనుటేగాని యర్థమీదు। శాస్త్రివాదులునిన్ను సభలనాడింతురన సామెతయేగాని చనుట లేదు॥

గీ॥ మాయసంసారమహిమను మరలదగిలి।
సల్పుచుంటినిచర్విత చర్వణంబు।
నెటులనాశము చేసెదో యీదురాశ।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ జాతులందురుదాని శక్తి తెలియరాదు కలికాలమహిమలో గప్పబడియె। నీతియందురుగాని నివురుగప్పినవిప్పు తీరునన పము తేటపడదు। సత్యశౌచదయల జరగెకిపురుషులు మచ్చుకైనను లేక మాయమైరి। సద్భక్తవరులను సందియమేగాని నమ్మికమదిలోననాటదాయె॥

గీ॥ ఏమిచేయుదుదినములు నెగిరిపోయె।
నింక నేమాదునోయను శంకలాయె।
విన్నగానకకన్నులు నిలిచిపోయె।
విమలగిరివాస తిరుపతి వెం॥

ఉ॥ కానగరావునీవుధర గవ్వడుచున్నదిలోకచిత్రముల్ । గానసు ఖంబుమానికడు కష్టములందగనేలనీపద ధ్యానముజేసినత్యము ను దానమధర్మములూనియుందున జ్ఞానులపజ్జజేరనిక జచ్చు చుపుట్టుచు వెంకటేశ్వరా॥

సీ॥ సద్గుణారాధనల్ సల్పితేలుదునన్న సామగ్రినాకెట్లు సాధ్యప డును। నిర్గుణారాధనల్ నిల్పివేడుదనన్న నీరూపమెటుమదిల్ నిలుపగలను। దానధర్మములచే తరియింతుననిఎంచ ధనము సంపాదించి దాచలేను। సత్యవ్రతముబూని సాగిపోదమటన్న నన్నృతవాదులమధ్య వణగినాను॥

గీ॥ భజనమేశరణనిపల్కు భక్తవరుల।
పల్కులనునమ్మిపాడెద పద్యవిధుల।
ముంచినను దేల్చిననునీవె ముందుగతుల।
విమలగిరివాస తిరుపతి వెం॥

జాతిధర్మమెరంగి సంచరింతుననటన్న సహవాసదోషము చా వనొట్టు। లోకధర్మమెరింగి లౌకికమునను‌న్న లోకులేకాకులై కేకిఉదురు। వైదికవృత్తిని వంగియుందునటన్న భాగ్యములై భార్యపట్టుపట్టు। నుద్యోగికడకడు నొదిగియుందునటన్న నాలి నితెమ్మని యతడుకోరు॥

గీ॥ ఇట్టివ్యవహారములజేర నిదుగొనొట్టు।
పెట్టుకొంటినిబోయిన పిలిచితిట్టు।
మింకదరిజేర్చిప్రోవుమ దేలరట్టు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ సంగీతసాహిత్య శాస్త్రిపురాణాది సద్విద్యలుజరుగు సభలు
లేవు। వాల్మీకిభాషనునేర్వ నూహించినట్టిచో సామ్ముకోరని
బహుల్ చూడబోము। నిగమాగమంబులు నేర్చుకొందునటన్న
వానినేర్పగజాలు వారులేరు। వ్యవసాయమునుజేయ వాంఛ
కల్గినయెడ మాహక్కుభూములు మాకురావు॥

గీ॥ ఇట్లుమారెనులోకమి దింతలోనె।
మరియువిపరీతములుపుట్టు మాన్పనౌనె।
నీదుసత్కృపలేక నేనెగడగలనె।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ కవితచేతనుగల్గు గౌరమంతయు తొలగించితినినేను దేబెవగు
చు। పనిలేకనపలను ప్రస్తుతించితినాలు బిడ్డలకన్నము పెట్టకలది
యట్లుచేసితిగాక యధమాధములు కొందరన్యాయమునపకృ
తు లపహరించి। ఋణమునబడియొక్క తృణమైననీరెరి యెం
తటిపరనులో యెంచవలయు॥

గీ॥ నిన్నుపొగడకనీచుల నిలువబెట్టి।
ప్రాసితినికొన్ని తెలియక వరుసపెట్టి।
కావుమీతప్పులను నీదుకాళ్లు గట్టి।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ మాతృగర్భమునందు మసలితొమ్మిదినెలల్ సకలబాధలుపొంది
వెకలివచ్చి। ముఖముస్లీలతడపు మొదలుగాతుదిదాక పడరాని
బన్నముల్ పడుచునొచ్చి। పాత్రిళ్లలోబడి పొరలుటకొన్నాళ్లు

కొన్నాళ్లిత ప్పుటడ్గులను బెట్టు। పైదువత్సరములకు నత్యరా
భ్యాసినై మదుకుటోజ్జలపోటు బడితియకట॥

గీ॥ పెండ్లియాడినదే మొదల్ పెచ్చరేగి।
కనులుగానకతిరిగితి గానభోగి।
శయనయితనై వరక్షించు దయకులోగి।
వమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ సచ్చితానందనీ సన్నిధిసేవలు చేయుచుండగనైన జెప్పవయ్య।
యమరవందితనీదు విమలచరిత్రముపాడుమంచనినైన బలుక
వయ్య। నీభక్తవర్యులు నీవూజలనుజేయ కన్నులైనను విప్పి కన
గదయ్య। కమలనేత్రానీదు కరుణనుత్రేగంట చూడ్కులనై
నను జూడవయ్య॥

గీ॥ ఎండమావులుసంపదలేలయయ్య।
శాశ్వతానందపదవి నొసంగవయ్య।
నమ్మితినినిన్ను నిజమని నమ్ముమయ్య।
విమలగిరివాస తిరుపతి వెం॥

ఉ॥ కామముద్రుంచుమంచుపలు కావ్యములందురచించుచుండు
రా। కామముద్రుంచుసజ్జనులు గన్పకరిద్ధరనెంచిజూడగా। నీమ
ముచేసినామమరి నీరజనేత్రులగూడమన్నయా।స్వాములశాట్లు
నీవెగను సందులదూరగ వెంకటేశ్వరా॥

సీ॥ నీకటాక్షములేక నిస్సారుంగగనౌన శూలికైననుతమ్మి చూలి
కైన। నీకటాక్షములేక నిస్సారుంగగనౌన మునులకైనను

మానధనులకైన। నీకటాక్షములేక నిస్సారమౌగగనౌను వాణి
కైననునీశు రాణికైన। నీకటాక్షములేక నిస్సారమౌగగనౌను
సురలకైననుమహీ సురులకైన॥

గీ॥ తన్నుబట్టినదుర్గుణ తస్కరులను।
తరిమిసత్యముదయశాంతి ధర్మములను।
తవిలిమెలగెడిఘనులునీ దయనుగాంతు॥
విమలగిరివాస తిరుపతి వేం॥

సీ॥ ధనములేకున్నను ధరనుసౌఖ్యముసున్న తలిదండ్రులాలియుఁ
దలపరన్న। బంధుజనుల్ పరాభవముచేసెదరన్న। వ్యాతిరే
సుఖమ్ముపట్టి బ్రతుకుకన్న। ధనమురావలెనన్న దంభముసత్యము
దార్జన్యములుచేయు దక్కునన్న। కొన్నాళ్ళనిలచితా కుడుచు
నేమోయన్న తరలిపోవలెజముతంతివిన్న॥

గీ॥ నాలుబిడ్డలుపశువులు నన్నెకధనము।
తొల్లితీరకనిల్చిన కల్లఋణము।
నిన్నుబొందకచెల్లను నిజమునిజము।
విమలగిరివాస తిరుపతివెంకటేశ॥

సీ॥ నినునుతించుటకునై నిశ్చలతవలయు వాసననోటికా భాగ్యమేది
నినుస్మరించుటకునై నిశ్చలతవలయు చంచలమతికట్టి సౌఖ్య
మేది। నినుగనుగొనుకనుల్ నిల్చియుండగవలె తిరుగుపాపులకట్టి
తేకువేది। నినుదెలియుంగ పాండిత్యంబుకావలె జ్ఞానహీనునకట్టి జ్ఞానమేది॥

గీ॥ ఎన్నొపాపములను జేసి యిలనుబుట్టి।
మరల జేయుచునుంటిని మానకిట్టి।
జన్మములనియకే త్రోపు జాలిపుట్టి।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ శ్రీనివాసా నీదు చిద్విలాసముజూడ నాత్రముజనియించె నయ్య
యెపుడు। వెంకటరమణా నీ వేడుకలనుజూడ కాంక్షగల్గెనుగాని
గాంచుటెప్పుడు। నీలనీరదవర్ణ నీదరిజేరగ వాంచగల్గెనుగాని
వత్తునెపుడు। పద్మలోచన నీదు పదసేవసేయగ నాశపుట్టె పదము
లందు నెపుడు॥

గీ॥ బాల్యమాదిగ నిట్టి కూర్చి పాటుపడిన।
దీర్ఘదవు గాక కోర్కెలు దెలియనైతి।
తుదకు దెలిసితి గావక వదలతగునె।
విమలగిరివాస, తిరుపతి, వెంకటేశ॥

సీ॥ శ్యామమోహనమోము చందమామనుమీర ముంగురుల్ నొస
టపై ముద్దులూర। చల్లని చూపులు షట్పదంబులమీర గళ
ముశంఖమువలె కళలు దేర। తులసిమాలికలచే వెలయు పెన్ను
రమున సిరితాండవంభాడి నేదదేర। ఆజానుబాహువు లఖిల
లోకములేల ముణుకులదాటుచు మురిసిజార॥

గీ॥ నాభికమలమునందున నలువపుట్టి।
వదుము సింహాపుగరువము విడువగొట్టి।
గంగజనియించు పదములు గల్గినట్టి।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

చ॥ కవితను చెప్పవచ్చు ఘన కావ్యములన్ వరియించి సభ్యులన్ ।
భువిదనియింపవచ్చు కడు పూజలు చేయుచు బొట్లు దిద్దుచున్ । పవ
నము బట్టవచ్చు పర, భామలసొమ్ములనాసమానినీ। భవనము జే
రు మార్గమును బట్టుట సాధ్యము వెంకటేశ్వరా॥

సీ॥ కలియుగ వైకుంఠ నిలయమిది తిరుపతి గాకున్న నీశక్తి గలదె
యెందు। వెంకటాచలశక్తి వినగ వ్రాయగనౌన ఫణిరాజుకల
మైన భ్రాంతిచెందు। నీగిరిరాజున కెన్నియోనామము లన్నిటి
కిమహిమ లలరెనందు। గంగధారలుకడు ఘననామములనొప్పి
ప్రవహించి కావించు ప్రజకు విందు॥

గీ॥ నామములపంక్తిధారల నీమములను।
వ్రాతునికమీద నాదగు భారమూను।
దేనికైననుసీదగు తిరిపెమూను।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ కోరినకోర్కెలు కొనసాగుచుండుటన్ చింతామణియటంచు
చెలగుచుండె। జ్ఞానోదయంబౌట జ్ఞానాద్రియనినిండె తీర్థాచలం
బయ్యె తైర్థికులకు। పుష్కరశైలము పుష్కరిణులుగల్గ వృష
భాద్రియనుటకున్ వృషభుడుండె। నరసింహుడై దైత్యు నుర
మునుజీల్చుట నరసింహగిరియంచు నామమునె॥

గీ॥ అంజనాద్రి శ్రీహనుమంతుడవతరింప।
అలవరాహాద్రి హరివరాహంబటనౌట।
నింకనున్నవిపర్వత నిహపరేశ।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ సిరిగూడి వేడ్కను శ్రీహరి క్రీడింప క్రీడాద్రియనుపేర కీర్తిచెందె। శ్రీనివాసునకును శేషుడునగయాట శేషాద్రియనుచును చెల గుచుండె। వైకుంఠమును బాసి వసుధనుగరుడుడు నమరుచుం టనుగరుడాద్రియయ్యె। ననిమిషులందరు కనుగొనుకతమున కనకాచలంబని కాంతిమీరె।

గీ॥ అటులె యానందగిరి మొదలైనయట్టి।
పేర్లతో వెల్గునిలకల్ప భేదములను।
తెలియజాలుదునే నేను దీనపోవ।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ దేహమస్థిరమని దెలిసి తెలియనట్లు మరవుజనించునో మాన్య చరిత। మలమూత్రములగుంట మనకేలయనిరోసి మరలగ్ర హింతునో మానివినుత। మాయసంసారము బాయుదునిక నంచు సవరణజేతునో సదయహృదయ। యాశాపిశాచము నవలద్రోలగనెంతు దాహముతీరదు ధనముచేత॥

గీ॥ కలియుగంబుననిట్టిదా కనకచేల।
సత్యముగదోచిరోచదు స్వప్నలీల।
వేగదాటించుమికమమ్ము విభుఫలోల।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ పసిడికుండలతోడ పరగదేవళిమొప్ప దర్శింపగలుగునో దావ వారి। శాంతస్వరూపనీ శ్యామలతనుకాంతి కనులవిందెప్ప డౌనో కరుణపూర। వెంకటరమణనీ వెంకటాచలగిరి నెక్కుచుదీ గుచుండ నిమ్ముశౌరి। సద్భక్తవరులునీ సన్నిధిబాడగ కలసిపా డగనిమ్ము కరుణమీర॥

గీ॥ నీకునామొడనిజముగ నెనరుగలదొ।
లేదొ తెలియగరియుర్యో లేవరాదొ।
దాపునుండియుదొరకవు తగవుకాదొ।
విమలగిరివాస తిరుపతి వెం॥

మ॥ నిజమేమో తెలియంగరాదుగనగ న్నిస్సారసంసారమే। నిజ
మంచున్ తలపోసిమోహమునతా నిర్మూలనతావంతకున్। భజ
నానందమునొందిభక్తుడగుచున్ భావింపడా శ్రీహరిన్।నుజనుల్
పోయెసిత్రోవ వెల్లతనకున్। చోద్యంబుగాదోచెడిన్॥

సీ॥ ఉద్యోగములనుండి నుత్తములైవారి నెరిగిమెలంగిన నరులు
లేరె। భవవార్ధిన్బడి పాటుపడుచునంటి యంటకతిరిగుజ
నాళిగనవె। నిస్సంగులై భువి నివురుగప్పినసిప్పు తీరునతిరిగెడి
తీరుసూవె। యేకపత్నీవ్రతం బేపూనుచుపతివ్రతలు లేకయుండిన
దారిపోవె॥

గీ॥ అనుచుమదికెంతదెల్పిన నాదుకోదు।
కుక్కవంటిదియీబుద్ధి కుదురులేదు।
నీదుదయలేక మాకిక నేర్పురాదు।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ నీమహిమనుగదా నెగడుచుండిరిజనుల్ భూపాలకులమంచు
భూమియందు। నీప్రజ్ఞచేగదా నిల్చుచుండిరిగొప్ప విద్వజ్జనుల
మంచు విశ్వమందు। నీదయచేకదా నేర్చుకొంటిరిచిత్ర వైచి
త్ర్యములుచేయు పనులుముందు। నీప్రాపుచేకదా నిశ్చలమతు
లైరి భవవార్ధిదాటుచు పరమమునులు॥

గీ॥ నీకటాక్షము లేకిక నిన్ను గాన।
జాలరెంతగ దెలసిన సగనులైన।
మాయతొలగించి బ్రోవవే మమ్మికైన।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ పచ్చనిచాయను లచ్చికన్నులబడ నక్రమంబులుసేయ నవగ
బోను। విచ్చలవిడినొక్క మచ్చెకంటెనిజూడ పరకాంతిగా నెం
చి బాయలేను। ప్రభువులదరిజేరి ప్రజ్ఞకుకొండెముల్ చెప్పక
మంచిని చెలగబోను। కలియుగమునన్నివు కరుణనుదెలసిన కను
లారనీరూపు గాంచరాను॥

గీ॥ ఏమినుకానుంటినోధర నెరుగబోను।
ఘోరసంసారవార్ధిని గూలినాను।
తెరవుగన్పించిప్రోవక తేలలేను।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ మిగులరోగములంటి వగలగుందుగనీదు శతకము మొదలిడ
శక్తివచ్చె। పదిపద్యములువ్రాసి భక్తివానినినింప మరికొన్ని
వ్రాయగ మనసువచ్చె। ముప్పదిపద్యముల్ ముగియనీపైనను
రాగమత్యధికము రాగజొచ్చె। నెంతవర్ణించిన నిసుమంతయై
తోచి కీర్తించుపేరాస కేకహెచ్చె।

గీ॥ జారపురుషునిమరిగిన చానబోలి।
విసువజాలకరుచిపుట్టె వేగజాలి।
పసిడికాపాడువంతల బారదోలి।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ కాళిదాసాదిసత్ కవులరీతిని వ్రాయ కాళికాదేవిని గాంచ లేదు। పోతనామాత్యుని పోలికగాబల్క భారతినాకంట బడుట లేదు। సహజకవిసమీర సాగిపోదమటన్న భోజనిరూపము భువినిరాదు। ప్రస్తుతకవులనే బతిమాలుదునటన్న నైకమత్య మువారి కగునుచేదు॥

గీ॥ నీపదంబులపై భక్తి నిలిపినాను।
గణయతిప్రాసముల నేను కాయలేను।
నీచరిత్రనుతప్పింద నిలువనౌను।
విమలగిరివాసతిరుపతి వేంకటేశ॥

ఉ॥ కల్లనిజంబుగాదలచి కాంక్షవహించి పరార్థమెల్లనుల్। కొల్ల గొవంగజూతురిల కోవిదులై ననుకూడదందురా। తల్లికనుల్ప డంగనిక తాళుదురే ప్రజమాయజేయకే। పల్లవపాణులకు ధన ము పజ్జకుజేర్పకు వెంకటేశ్వరా॥

సీ॥ దశవేషములపూల దండనీమెడనిండ ధరియింపవయ్యనే దత్త పరతు। మత్స్యకూర్మవరాహ మనుజసింహాకృతి వామనరామ శ్రీ రామరామ। బౌద్ధకలికిరూప పదివేసములమాల వేయు టయేకాదు వేసుపరతు। మత్స్యమైజలధిసో మకునివధించిన మొదలుగతుదిగాగ ముగియజేతు॥

గీ॥ కూర్మమైసురాసురులను కుదురుపరచి।
వరవరాహమై దితిసుతువధయొనర్చి।
మనుజసింహుడవై దైత్య తనయుగాచు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ అదితికన్యపులకు నవతరించితివయ్య వామనమూర్తివై బలిన
డంప। పరశురాముడవౌచు బలమునరాజుల పలుమారువధి
యించి ప్రబలినావు। శ్రీరామమూర్తినై సీతను బాయుచు
బడరానిబన్నముల్ పడసినావు। వాల్మీకుడేయవి వర్ణింపవలె
గాక మాబోంట్ల తరమెర మావిలాస॥

గీ॥ జనకొంచెముదెల్పెద నవధరింపు।
పుత్రకామేష్టినిబోడము మొదలుతుదకు।
పట్టముంగట్టుకొన్నట్టి పరమకథను।
విమలగిరివాస తిరుపతి వెం॥

శ్రీ మ ద్రా మా య ణ ము.

సీ॥ దశరథభూజాని తనయులవడయంగ పుత్రకామేష్టిని పూనిబుు
శ్య। శృంగునిబిలిపించి శిష్టమానులగూడి యాగము సేయగ
వంతమెచ్చి। పీతిహోత్రుడు దెచ్చి విమలపాయసమియ్య। దశ
రథుడందుచు తరుణులకును। పంచిబెట్టగవారు పాయసముభు
జించి పుత్రులవడసిరి భూపుడలర॥

గీ॥ భరతశత్రుఘ్నులనుకైక పడతిగాంచె।
ననుజసౌమిత్రి వడసెను యాసుమిత్ర।
పొసమితివిసీవుకౌసల్య కడుపునందు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ రాబీజమునుబల్కి రయమునసఘములు ముఖము వెల్వడిపోవు
మొదలునుండి। మాబీజమునుబల్కి మరలగజొరకుండ పెదవు
లంతలుప్రతై బిగిసియుండు। నాకారణమునసీ కమరెనునామము
శ్రీరాముడనిముని శ్రేష్ఠులనగ। సౌమిత్రిశేషుడు శంఖచక్రం
బులు భరతశత్రుఘ్నులై ప్రక్కనమర॥

గీ॥ శ్రీయయోధ్యనుజన్మించి శీఘ్రముగను।
గాధిసుతునొద్దశస్త్రాస్త్రబోధవడసి।
తాటకినిద్రుంచి కౌశికుతపముగాచు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ పాషాణమైపడ్డ పడతినహ్యాలకు పదమునశాపము బాపినావు।
కౌశికానుజులతో కరుణనుమిథిలకు వెడలిఋష్యాశ్వరువిల్లు విర
చినావు। జనకుడురంజల జనకజపెండ్లాడి తమ్ములపెండ్లిండ్లు దలచి
నావు। సౌమిత్రిభరతుడు శత్రుఘ్నులందిన కల్యాణశోభలగాం
చినావు॥

గీ॥ పరశురామునిగరువము భంగపరచి।
తల్లిదండ్రులుతమ్ములు తరుణిసీత।
వెంటనడువనయోధ్యకు వెడలినట్టి।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ తండ్రిప్రేమనుసీకు దలచెపట్టముగట్ట మంథరబోధచే మగువ
కైక। వరములకోరెను ధరభరతునికీయ దశరథుగుండియల్
దడదడమన। నడవిని శ్రీరాముడటివలోపదునాల్గు వత్సరమ్ములు

నిల్వవలయుననగ। దశరథభూజాని ధరణినిగూలెను తనయుని సీతను దలచుకొనుచు॥

గీ॥ చర్యనంతయుగనిపెట్టి సరసజేరి।
తంత్రిపదములకొరగుచు తల్లికైక।
సెలవునంనుచునడవికి జేరలేదె।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ జనకజాలక్ష్మణుల్ వినయముతోగొల్వ పర్ణశాలనుగట్టి పంచవటిని। మునముననుండగ ముదితశూర్పణఖనిక్ కామించిక్రోరెను కావరమున। వలదనవినకున్న వనితశూర్పణఖను ముక్కు చెవులుకోసి మొంచిజేసె। దరమినరక్కసి తరలిరావణునితో జరగినవృత్తాంత సరణిదెల్పి। శీతనువర్ణించి చేకొనుమంచును హెచ్చరించిదైత్యు డెదనుమెచ్చి॥

గీ॥ వేగమారీచునిర్రెమో వెడలుమంచు।
బల్కమారీచుడయ్యెను పసిడియిర్రి।
దానిజనకజకోరినిక్ దరమలేదె।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ ఆశేసిదవ్వేగి హాలక్ష్మణాయంచు బడినజానకిగుండె ప్రవక్కలగుచు। మరదిలక్ష్మణుబంపి మసలుచునుండగ తపసివేసమువేసి దశముఖుండు। సీతపజ్జకుబోయి శివశివాయనినిల్చి భిక్షపెట్టుమటంచు వేడునంత। ధరణిజశరణించి తపసినిపూజించి భిక్షపె

గీ॥ తపసివేసముచాలించి దశవదనుడె।
యగుచునిలిచిరభయమున నవనిబడిన।
దైత్యుడామెనుగొనిపోవ తల్లడిలవె।
విమలగిరివాసతిరుపతివెంకటేశ॥

సీ॥ అందందవెదకుచు నాజటాయువునోట జనకజదుస్థితి వినుచునో రగి। మూర్ఛిలితెలివొంది మొదటనాపక్షికి మోక్షమొదయ చేసి ముందుపడచి। హాసీతభూజాత హాజానకీయంచు నెలుగెత్తి యేడ్చుచు నెదుటనున్న ఋష్యమూకముజూచి యేడ్చుచునుం డంగ జనకజనగలట కనులబడుట॥

గీ॥ నరసిపేర్వేరదలచుచు నాపరాని।
దుఃఖనీరధిలోబడి దొర్లుచుండ।
లక్ష్మణుడునిన్ను జేయడె లాలనమ్ము।
విమలగిరివాస, తిరుపతి, వెంకటేశ॥

సీ॥ ఆసొమ్ములన్నియు నచ్చటపడవైచి కిష్కింధదరిజేరి కించనుండ। మారుతిదయచేసి మన్నించిసుగ్రీవు చెల్మిచేయించిన శీఘ్రముగను। బలశాలివాలిని పడగొట్టిపట్టము సుగ్రీవునకుగట్టి సూక్ష్మముగను। జనకజవెతికించుమనిపల్కసుగ్రీవు డట్లెచేసెదనంచు నతివకూడి॥

గీ॥ నిఖలభోగములందుచు నీదుసెలవు।
మరచియుండినకని పెట్టి మరలననుజు।
బంపిసుగ్రీవుపిలిపించి పలికినట్టి।
విమలగిరివాస తిరుపతి

సీ॥ జనకజ వెదకింప జాగేలచేసితి వనినంతసుగ్రీవు డదరిపడుచు। వానకాలముచేత మానితినిన్నాళ్లు వెతకింతునిప్డని పీకులైన। వానరులందరిఁ వరుసను పిలిపించి దశదిశలకునంపె తత్క్ష ణంబు। సీము్ద్రికనుగొని నీరధిదాటుచు మారుతిలంకను జేరి యచట॥

గీ। లంకిణినిజంపి వెదకుచు శంకలేక।
యెట్టకేలకశోకము గట్టుదెలిసి।
చేరమారుతిసీదయ చిక్కెకతన।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ ఆంజనేయుడశోక మంతయుశోధించి దనుజకాంతలలోన దన రుచున్న। జనకజఁబరికించి చరణములనుబడి నీభావమహిమలు నిజముదెల్పి। ముద్రికనందించి ముదముననిల్చిన హనుమంతు నాసీత యాదరించి। పతినితో జెప్పుని ఒతిమాలహనుమంతు డాయాజ్ఞ శిరమున నమరనిల్పి॥

గీ॥ ఆకటికినోర్వకఫలమ్ము లడగినంత।
నట్లెగానుమని సెలవిచ్చె నమ్మసీత।
చిత్తమనిపోయెనీదగు సేవకుండు।
విమలగిరివాస తిరుపతివెంకటేశ॥

సీ॥ ధరణిజసెలవంది తరుచరముఖ్యుండు వనమునఫలములు తిని యుతుదకు। నారామమునతరు లవనిసిబడవేసి నిర్మూలమొనరించె వెనరులేక। కావలిరక్కసుల్ కరకుశరములేయ వారల నందరి వాలమునను। జుట్టినేలకుగొట్టి పొట్టలుంజీల్చిన జచ్చిరివారలుఁ చాలవుడు॥

గీ॥ పరుగునను బోయి రావణు పజ్జనిలిచి।
జరిగినది దెల్పనతుని ననుమతించు।
పరగునను బంపె నీదగు శాత్రవుండు।
విమలగిరివాస తిరుపతి వెంకటేశ॥

సీ॥ లక్ష సైన్యము తోడ నక్షకుమారకుం డరిగె హనుమానుపై నచట
జంప। తోరణ స్తంభము దానను హనుమంతు డక్షకుమా
రకుం దదరి చూచి। శరముల సంధించి బాణవిరనేసిన నవి యన్నిక
పివరుం డణగ ద్రొక్కి। తరువ్వమున వాని ధరణిబడ గొట్టె
దశకంఠు గుండెల ధైర్యమెడల॥

గీ॥ చావువార్తయొకడు దెల్ప చాలగినిసి।
జ్యేష్ఠసుతుడగు నా యింద్రజిత్తు నంపె।
రావణుడు నీదు భక్తుని రాయుమంచు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ తండ్రి సెలవుపొంది తగుసైన్యములతోడ నింద్రజిత్తు నరిగె ఇల
చలింప। నంజనీసుతుపైని నధికశరము లేయ నతడు సంహరిం
చుచు హుంకరించి। పర్వతములు తరుల్ వృక్షములు గురియ మే
ఘనాధుండంత మేను నొచ్చి। బ్రహ్మాస్త్రమును వేయ వాయుసు
తుడు లొంగె శాపము చేతను శక్తి నణచి॥

గీ॥ యట్టి హనుమంతు బంధించె నసురవరుడు।
తండ్రిపాలికి గొంపోవ తనయు మెచ్చె।
నీదు భక్తుల నెరుగరు నీరజాక్ష।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ గర్దిపైకూర్చుండి గర్దించుచుండిన పంక్తికంధరుజూచి పంత
గించి। వాయుసూనుడుతన వాలముపీఠము జేసికూర్చుండగా
రోసమొదవి। దానవుడలగుచు తెంచరముఖ్యుని వచ్చినపనిచె
ప్పవలెనటంచు। బల్కినదనుజుతో పవమానసుతుడనె రామ
దూతనుసన్ను రాముడంపె॥

గీ॥ జనకజనుమాడవచ్చితి జముపులేక।
సీతకాదురసీకోక సీతువాచు।
బల్కెహనుమంతుడనినీదు బలముకాదె।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ అవాక్కులకలగి యాదశగ్రీవుడు చంపుడీకోతిని చంపుడనగ।
నంతవిభీషణు డనిసీతికాదని వారించిచానరు వాలమునకు।
కోకలుచుట్టించి కొననగ్నినంటించి విడిపించెవానరు వీరున
పుడు। నాలి ఛాచిచ్చుతో నతివేగమునబోయి లంకగాల్చెదనుజు
హాంకమణగ।

గీ॥ భక్తుడైనవిభీషణు భవనమొకటి।
తప్పలెక్కినవన్నియు తగులబెట్టి।
వాలమార్పగబోయెను వార్ధికడకు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ వాయుసుతుండంత వాలముచల్లార్చి సీతమ్మదరికేగి సెలవుగడసి।
నీరధిలంఘించి నేస్తునసుగ్రీవు వనమునఫలములు దినుచు
నుండ। నివిధమంతయు కావలివాండ్రేగి సుగ్రీవుతోచెప్ప శూ
రుడప్పుడు। కుపితుడై చనుదెంచి కోర్కెమైనరుదెంచు మారుతి
బొడగాంచి మన్ననలను॥

గీ॥ రాము[illegible]కిఁ గొంపోవ రమణిసీత।
[illegible]నులంకను గాల్చివిక్రమము।
[illegible] తికౌగిట దీసినట్టి।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ [illegible] విభీషణునుపొంది వారిధిగట్టిక బయలువెడలి।
వా[illegible]లు బరువైనకొండలు దెచ్చివేయఁగనట దేలునటుల।
జే[illegible]నుడు సి[illegible]కు[illegible]ట నల్లునిపైనుండు వానచేత।
వా[illegible]నతో వారిధిదాటుచు లంకనుపడిజేరి శంక లేక॥

గీ॥ దురముమొనలిడిదనుజుల నురుము జేసి।
మేఘనాధాదియోధుల మృతులచేసి।
మూలబలమును మొదలంట నేలగలువు।
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ స్వల్పకాలముబోవ సైన్యమంతయుచావ దశముఖుడంతట తల్ల
డిల్లి। కుంభకర్ణునిలేప కొందరనంపిన వారలురక్కసువ డిని
జేరి। బలవంతమున లేప బడలికదీరక కుంభకర్ణుడులేచి కుపితు
డగుచు। దశముఖుదరిజేరి తన్నులేపినపని దెల్పుమనగనతడు
దెలిపెనిట్లు॥

గీ॥ రాముడనునీచనరుడిట. రాక్షసులను।
తనయులను బంధులనుగొట్టి దనరుచుండె।
వానిజంపగబొమ్మని పంక్తిముఖుడు।
విమలగిరివాస తిరుపతి వెం।

సీ॥ వారించిసీశక్తి వర్ణనచేసెను కుంభకర్ణుడప్పుడు కోర్కెపుట్టి రాముడు శ్రీహరి రాక్షసాంతకుడయి పుట్టెనుమనకాలు పురుష మియందు। మరిలక్ష్మిసీతయై మనలనుతరియింప దయచేసియు న్నది తపసివలెను। సీతనుగొంపోయి శ్రీరామునర్పించు మనిబ ల్కెరావణు డలగిబల్కె॥

గీ॥ దురముసకుబోనియెడనిన్ను ద్రుంతుననగ।
కుంభకర్ణుడు వెడలెను కుపితుడగుచు।
నీదువాస్తవముచేచావ నిశ్చయించి॥
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ కుపితుడై చనుదెంచు కుంభకర్ణునిజూచి బెదరికివానరుల్ భీతి గల్గి। రావణానుజుబిల్చి రామచంద్రుడడిగె నితనినామము పల్కు మిప్పుడనెడి। రామునితోనిట్లనె రాక్షసవీరుడు కుంభక ర్ణుడితడు కుమతిగాడు। రావణుబాధచే రణమునకరుదెంచె నీచేతచావగ నీరజాక్ష॥

గీ॥ గాసచంపుమునంగను కరుణజూడి।
కుంభకర్ణునిశిరముల గూల్చిధరణి।
దశముఖునిరాకకై జూచు తండ్రివీవు॥
విమలగిరివాస తిరుపతి వెం॥

సీ॥ అనుజచావునువిని మనమునదుఃఖించి పంక్తికంధరుడప్పు డైనమగుచు। గురునిశుక్రాచార్యు గురుతుగాదర్శించి పాతాళ హోమప్రశస్తములను। గ్రహియించినట్టిదై కారణమునువిని వెడలగవానర వీరులటకు। జనిభంగపరచగ సల్పిరిచర్యలు

గీ॥ నంగదునిబంపి రావణు నతివనటకు। తోడి దెచ్చినవనాసతి దుఃఖ మునను। నీదుమహిమలవర్ణించి నీతిదెల్పె। విమలగిరివాస తి॥

సీ॥ మండోదరియు నేడ్వ మఖముభంగమగుచు దశకంధరుడు లేచి తరుణికనియె। రాముడుశ్రీహరి భూమిజసిరియని తెలియకతే లేదు దేబెనగుచు। శ్రీరామచంద్రుని చేతచావగనెంచి పో యెదనింటికి పొమ్మటంచు। సెలవొసంగియుబోయి నిలచెను దురమున నీతోడపోరగ నేర్పుమీర॥

గీ॥ కఠినశరములు నేయుచు కడకువాని। పదిసిరంబులు నేలను బడగ గొట్టి। వానితమ్మునకారాజ్య భారమిచ్చె విమలగిరివాస తి॥

సీ॥ సీతనుబిలిపించి పీతిహోత్రునివలన నిజమునుపరికించి దాసరు పుట్టి। కౌగిటజేర్చుచు కన్నులనానంద బాష్పముల్ వ్రాలగ బల్కెనిట్లు। నినుదెలియకపోను నిఖిలలోకములకు సాక్ష్యము కొరకిట్లు సల్పినాడ। కోపింపవలదని కోమలితోగూడి పుష్ప కమెక్కుచు పురముచేర॥

గీ॥ వాంఛపొడమియువానర వరులుకొలువ। దనుజులందరునీదగు దాపుజేర। భరతు నడుమనుగలియుచు పురముజేరు వి॥ తి॥

సీ॥ శ్రీరామమూర్తివై సీతయుసౌమిత్రి భరతశత్రుఘ్నులు సరస నిలువ। కైకకుప్రణమిల్లి కౌసల్యసౌమిత్రి కాళ్లనుపడిలేచి కరు ణతోడ। పౌరులబంధుల పల్కరింపులొనర్చి గురునివశిష్ఠుని కోరికొల్చి। వానరదానవ మానవులెల్లరు పూనికతో తమ్ము పూజచేయ॥

గీ॥ నొప్పుగను వెల్గుచుంటివ యోధ్యలోను। నీకుపట్టముగట్టగ నిర్ణ
యించి। పురముశృంగారమునుచేసి గురువరుండు। వి॥ తి॥ వెం॥

సీ॥ బంగారుగద్దియ పైనిజానకియునీవలరుచునుండగ నావశిష్ఠు। డప
గంజికలశంబులందు నీళ్లందెచ్చి నీకుపట్టాభిషేకము సగడజేసె।
సౌమిత్రిఛత్రము సరగునబట్టగ భరతశత్రుఘ్నులు భద్రము
గను। చామరములువేయ మారుతితనయుడు పదములువట్టుచు
భక్తిమెరయ॥

గీ॥ భూసురులుదీవనలొసంగి పొగడుచుండ। నప్సరోంగనలట నృ
త్యమాడిపాడ। నొప్పుగనుకట్టుకొంటివ యోధ్యపురము। వి॥ తి॥

సీ॥ రామాయణముతోడ రామావతారము ముగియించి శ్రీకృష్ణమూ
ర్తినైతు। పరమభాగవతుడై బాల్యమునందున జేసినక్రీడల
జెప్పగలను। సురలకభయమిచ్చి సుదతిదేవకివసు దేవులకుద
యించు తెన్నుమొదలు। కంసమర్దనమాదిగలమిగుల్ కథలను
సూక్ష్మముగానిందు జూపువాడ॥

గీ॥ రాముడవునీవె శ్రీబలరాముడవును। కృష్ణుడవునీవె శ్రీమహావిష్ణు
వీవు। నీవులేనిదిలేదెందు నీరజాక్ష। వి॥ తి॥ వె॥

సీ॥ కలహప్రియముకునాడు కంసుపాలికిబోయి కృష్ణుడుపుట్టినిట్టి కూ
ల్చునతడు। దివిజులమొరవిని దేవకికడుపున బుట్టుననుచుబల్కి
పొట్టనిండ। వెడలెనారదముని వీణనుమీటుచు కంసుడుభయ
మున కఠినుడగుచు। చెల్లెలిబావను చెరసాలలోనుంచి పుట్టు
పిల్లలనెల్ల మట్టిచీల్చ॥

గీ॥ నంతకృష్ణుడవై పుట్టి యాడపిల్ల। నచటబడవై చిర్రేపల్లె నందు జేర। నందుకూనవటంచునిక్ నాతులనరె। వి॥ తి॥

సీ॥ చెల్లెలుదేవకి చిసుతనుగనెనని వినికంసుడటకేగి విఫలుడయ్యె। దేవకిపుత్రికర్ణ తెగటార్చవలదన వినకకంసుడుదాని విసరిన రుక। గగనమునకుబోయి ఘనఘనధ్వనులను బల్కెనాకన్నియ భయము లేక। గొల్లపల్లెనునిన్ను గూల్చెడిబాలుడు పుట్టెననుచు బల్కి పొలతిచనియె॥

గీ॥ నంతకంసునిగుండెల నదరుపుట్టె। కృష్ణునెటులైననజంపగ కోర్కె పుట్టె। గానిదొరకుదువేనీవు దానవారి। వి॥ తి॥

సీ॥ దేవుడవైనీవు దేవకీకి-వసు దేవునకుదయించి దివిజులలర। తొట్లలోపవళించి తోయజాక్షులుపాడు జోలపాటలనెల్ల నాల కించి। నిదురించునెపమున నింకుకన్నులమూసి పాటచాలించిన పల్కరించి। నందయశోదల నందనుడనవారి పొత్తిళ్లలో బడి పొరలినావు॥

గీ॥ అల్లరలుచేసిజోకొట్ట నణగియుండి। తల్లిచనుపాలకుమరల తగవుపెట్టి। చన్నుగుడుచుచునిదురించు సారసాక్ష। వి॥ తి॥

సీ॥ ఘలుఘల్లనిశాళ్ల గజ్జలందెలుమ్రోయ ముజ్జగములమోయ బొజ్జకదల। తప్పటడుగులతో తల్లిపాలికిబోయి బాయిపెట్టుమటంచు బట్టలాగ। బూచిబూచియటంచు బుదిరింపబెదరక బొజ్జనిండుగపాలు బోసికొంచు। బలరాముతోగూడి వాకిటనాడుచు వన్నునుతినుచుండు టన్నగాంచి॥

గీ॥ తల్లిపాలికిపరుగెత్తి తమ్ముఁడదిగో, మన్ను తినుచుండెననిబల్క-
మగువనీదు। నోరుతెరచిన భువనముల్ నోటఁజూపు॥ వి॥ తి॥

సీ॥ తల్లియశోదమ్మ దరిపాలుద్రావక నల్లరిజేయుచు నాడుచుండ।
కంసునిపంపున కలుషాత్మురాలగు పూతనయనుపెను భూతమొ
కటి। కామరూపిణిగాన కాంతయై చనుదెంచి తల్లియొడిని
నుండు తనయుదీసి। విషముచేనింపిన పెద్దపాలిండ్లను నీనోటి
కందియ్య నేర్పుగాను॥

గీ॥ పాలుద్రావుచురక్కసి ప్రాణములను। బీల్చిచంపవెపూతన పెద్ద
కొండ। వలెనుధరబడె నీవొకబాలకుడవె. వి॥ తి॥

సీ॥ మందనునివసించి నందయశోదాది గోపులందరువిందు గుడు
చుచుండ। శకటాకృతినిమారి చనుదెంచిదనుజుడు వారలబా
ధింప బాలుడవయి। బండినికాలితో బడతన్నిచంపిన బాలు
యశోదమ్మ పట్టియెత్తి। బాలనలసితివని చనుపాలుకుడుపుచు
చక్కజేసెనుకుశల్ సమ్మదమున॥

గీ॥ మందనుండినయాదవ మాన్యులంత। భళిభళీయంచు నీగూరి
పలికిరపుడు। హాయిగాతల్లియుడ్డాల నలరుచున్న। వి॥ తి॥

సీ॥ తల్లియుడ్డాలిలో దనరుచుండిననీవు పర్వతమునకన్న భారమైన।
నంతయశోదమ్మ యలసినిన్నుంధరబడవైచె భారముపట్టలేక।
భూమిపైనీవును పొరలుటపొడగాంచి సుడిగాలి దనుజుడు
చుట్టుముట్టి। మింటికిగొంపోవ మెల్లనకనిపెట్టి సరగతృణావర్తు
చంపినావు॥

గీ॥ తనయుగానక దుఃఖంచు తల్లిజేరి। బుజ్జగించుచు కౌగిట పొందు
గాను। జేరతులగని రుక్మిణీ జీవితేశ। వి॥ తి॥

సీ॥ చేపువచ్చినపాలు చిపతనికిడుటకై తల్లియశోదమ్మ తనయు
దీసి। పైతొడపై వేసి పాలునోటనుబెట్ట నావలించిననందు నఖి
లమైన। వారినిధుల్ దిశల్ వనపర్వతంబుల నేరులగాలిని
నిఖనిశశిని దహనునాకసమును తారలగ్రహముల భూమి
భూతములను పొలతిజూచి॥

గీ॥ కనులుమోడ్చినుజూడగ గలుగునవయు। విధిపురందరశంకరుల్
వెరపుజెందు। చుందురనసేనుపొగడగానోపుదానొకో। వి॥ తి॥

సీ॥ బలరామకృష్ణుల బాలక్రీడల వ్రాయ దరమా॥ శ్రీసూరి దాసు
లకును। గోపాలకులగూడి గోపులవెనువెంట బలరాముడునుసేపు
పయనమగుచు। జెప్పశక్యముగాని చేష్టలచేయుచు నానందవా
ర్ధిని నలరుచుండ। నిముజూడగావచ్చి మింటరంభాదులు నృత్య
గానములతో నిలిచివేడ॥

గీ॥ శత్రుగణములకెల్లను శక్తులూడ। మానిజను లెండకుగొప్ప
మర్రిసీడ। తెలిసితెలియనియట్టులుతిరుగువాడ। వి॥ తి॥

సీ॥ దధినవనీతముల్ తరచుగభక్షించి చోరుడనంగను మీరినావు।
గొల్లపడంతులవల్లరిజేయుచు తల్లివెన్కకుబోయి దాగినావు।
గొల్లకామినులు నీతల్లితో చెప్పగ కల్లలటంచును కసరినావు।
తల్లికోపించిన దయజూపుమంచును వినయముజూపుచు వే
డినావు॥

గీ॥ మరలపసుగాత్రికాంతల మానసములను। దెరుచుటకు నన్నొ
చేష్టల జేసినావు। నిక్కమిది నేర్చి వ్రాసితి నీదువరుస। వి॥ తి॥

సీ॥ గోపాలకులనెల్ల గోవులగాజేసి గోవల్లభుడవంచు గుదిరినావు।
నేనురాజనుమీరు నీచసేవకులంచు పనులుచేయగవారిబంచి
నావు। ఇంటివారలమీర లిప్పుడనేచోరుడ ననినొవ్వులందుచు
నరగినావు। సూత్రధారుడనేను జాడవేసములుమీ రనుచు వా
రలతోడ నాడినావు॥

గీ॥ బంతులాటలనాడుచు బరగినావు। వేణునాదముపూరించి వెల
సినావు। జగములెల్లనువాశించు జాణవీవు। వి॥ తి॥

సీ॥ ఓపజాలకపోయి గోపికలందరు శ్రీకృష్ణచర్యలు చెప్పిరిట్లు। తల్లి
యశోదనీతనయుడుమాయిండ్ల జేసినచేష్టల జెప్పగలమె। కడ
వులలోపాలు పడుచులకునుబోసి తాత్రాగిభాండముల్ తన్ని
త్రోసె। నట్టిమీదనుబెట్టు చట్టిపగులగొట్టె। వెన్నమీగడ
మెక్కి వెడలినాడు॥

గీ॥ ఇట్టులేమో మొఱచెప్పిరి యింతులంత। వ్రాయశక్యముకావవివరు
సమీర। నీవుచేసినలీలలు నీకెతెలియు। వి॥ తి॥

సీ॥ త్రోవబోవుపడచుతో వెంటబడియేగి నగగూడవాయించువన్వె
నాడు। కొడుకులులేరను గొల్లభామినికి తా బుట్టంతుననిరవ్వ
పెట్టినాడు। పేరుచెప్పుమటంచు చిన్నపడుచుకొంగ పెదవికరచి
పైట పెరకినాడు। చేడెజలకమాడు జాడ తాకనిపెట్టి చెంతమె
ల్లగజేరి చెరపినాడు॥

గీ॥ కొడుకు కాదమ్మ నీ ముదుం దుడుకటంచు। గోపకాంతలు మొర్ర లిడ గోపి జేవి। మందహాసము చేసె నీ చందమునకు। వి॥ తి॥

సీ॥ మగువ యశోదమ్మ మందహాసముచేయ గోపకల్ గ్రమ్మర గోల గాగ। వినవమ్మ నీపట్టి పనులెన్నో యున్నవి చనువు వనౌక తెలుసు సైగ చేయ। నిందు చూలాలనే నిజమని వల్కిన నీచూలు మూలము నేస్పుమనియె। నిదురించుచుండుమా మదవతి జుట్టుకు లేగతోకను గట్టి లేపి త్రోలె॥

గీ॥ రాచబిడ్డనికీతీరు రవ్వతగునె। సిగ్గుబుట్టించుచర్యలు చేసెననిరి। యెన్ని చేసితి వొగాక యొరుగమయ్య। వి॥ తి॥

సీ॥ మగువయు మగడును మరచి నిద్రింపగ నడుమ తేలును బెట్టి నవ్వుచుండు। భార్యభర్తల నడుమ పామును పడవైచి పకపక నవ్వును బట్టలూడ। వ్రేపల్లెలో మేము కాపురములు చేయజాలమంచును గోపసతులు పల్కు। నచు బాయు టెరుగను నా చిన్ని కృష్ణుడు రవ్వ చేయకుడంచు రమణి సతుల॥

గీ॥ బుజ్జగించుచు పంపిన బొజ్జనిండ। పాలు ద్రాగుచు కడు బుద్ధిశాలి వలెను। తల్లికడ నటియించిన తండ్రి నీవు। వి॥ తి॥

సీ॥ పరమపురుషుకన్న భామ యశోదమ్మ దధిభాండమును బెట్టి తరచుచుండ। చిన్ని ముద్దుల యున్న శ్రీకృష్ణ యా వెన్న స్వీకరింపగ తల్లి చెంత జేరి। బాయి పెట్టుమటంచు బట్టకవ్వము వంత తల్లి యశోదమ్మ తనయు దీసి। యుష్టాలిలోనికి యుందిచ్చ పాలిండ్లు పాలు ద్రావు మనన్న బాలసీదు॥

గీ॥ బొజ్జరిందకయుండుట పొంతిగాంచి। బాలునటకించిబోయెను పనులుఁగల్గి। యంతనీవటుచేసితి వాగడంబు। వి॥ తి

సీ॥ గోపమ్మ వనుటయు గోపాలకృష్ణుఁడా దధిభాండ మునుకొట్టి దక్కినంత। వెన్నమీఁగడజుర్రి వెడలగగోపమ్మ చనుదెంచిచూచియు తనయుడిట్లు। చేసిపోయెనటంచు చిత్తమునదలంచి చోరునిజాడలఁజూడబోయి। రోటిపై పీటలు వాటముగను వేసి వెన్న దొంగిలుచిన్న యన్నఁజూచి॥

గీ॥ దొరకెదొంగంచుబట్టగ నురుకగాను। గంతిపఁగిడసాగితి వంత నీవు। వెంటబడుతల్లికిదొరకి వేడుకొన్న। వి॥ తి॥

సీ॥ వేడుచుండఁగనిబాలు వెరవించి రోటికి గట్టగత్రాడును కాంత దెచ్చి। బొజ్జచుట్టునుజుట్టి బొడ్డునవందక వేడుత్రాడందిన వెలితి యయ్యె। నంతకన్నను పెద్ద దాత్రాడుతెచ్చిన నదికూడనారీతి నందదయ్యె। నిట్లన్ని మోత్రాళ్ల నింతిదెచ్చినగాని। మొదటి త్రాడంతయె మోత్రియుండ॥

గీ॥ నలసటనుపొందితెరువెట్లు లనెడితల్లి। పైనికరుణించిబంధింపఁ బడితివీవు। ముజ్జగంబులుగల్గిన బొజ్జతోను। వి॥ తి॥

సీ॥ రోటికిబంధించి బోటిపనులకేగ రోటినీడ్చుచుబోయి నూటి గాను। జోడుమద్దులనంటి నీడుచుకొనిపోవ మద్దులుధరగూలె మహిచలించె। నటనలకూబరు డామణిగ్రీవుడు శాపవిముక్తులై సర్వలోక। పాలకుడైవగో పాలబాలకునీదు పదములపైబడి ప్రణుతిజేసి॥

గీ॥ సెలవుపొందిచనిరితము నెలవులకును। నందగోపకులసుదెంచి
బంధనమును। విప్పినుతియింపనవ్వుచు వెలిడనట్టి। వి॥ తి॥

సీ॥ బకునివత్సాసురుం బరిమార్చి ధేనుకా సురునిమర్దనచేసి సుర
లుపొగడ। కాళియఫణిఫణాగ్రములతాండవమాడి వలువగర్వ
ముద్రుంచి జలకమాడు। గోపికలవలువల్ గొనిపొన్నచెట్టెక్కి
మురళి వాయించుచు మురియుచుండి। గొల్లభామినులచే గొని
యాడబడివారి కోకలనొసగిన కొంటెవాడ॥

గీ॥ నవరసంబులకందని నల్లవాడ। వెన్నిజేసితివని వ్రాతు నెనక
తోడ। మూడుకన్నులవేల్పైన జూడగలడె వి॥ తి॥

సీ॥ ఘోరాసురులద్రుంప గోపబాలుడవయి యవతరించితియశో
దమ్మకిలను। బుట్టికొందరిగొట్టి పాలపురూరుచునుండ కంసుకు
కనిపెట్టి కాంతపుట్టి। చంపనుపాయము చక్కగనూహించి
చావగనెంచితా సవనమనుచు। బలరామునిన్నును పిలువంగ
నక్రూరు బంపించి పిలిపించె పటురయమున॥

గీ॥ పాలుపెరుగునుబట్టించి బయలువెడలి। మధురదరిజేరవచ్చియు
మహిమలలర। నన్నగూడుమనుండిన వెన్నదొంగ। వి॥ తి॥

సీ॥ బలుడునీవరుదెంచి పట్టణమునవచ్చు త్రోవనురజకుని త్రుంచ్ల
ణంచి। కుబ్జనుగనుగొని కుసుమచందనముల నాపెకురూపుసు
రూపుజేసి। నిన్నుగూడగవేడ క్రన్ననవవచ్చెదనంచు నాయుధ
శాలకంతనేగి। కావలివాండ్రను కాలునిపురికంపి రాజగేహము
నకు రాగనచట॥

గీ॥ కువలయాపీడమనియెడి కుంజరమ్ము। చూర్ణగతిఁ జేసి చాణూర ముష్టికులను
వధియించి। మామకంసునిబరిమార్చు మాధవుండ। వి॥ తి॥

సీ॥ కంసునిబరిమార్చి కనుపారగన్నట్టి తల్లిదండ్రులజూడ తరలిపోయి। చెరవిడిపించియు చరణములనుబడు బలరామునిన్నునుబట్టిదీసి। కౌగిటలోఁ జేర్చి కరుణను దేవకి పాలిండ్లు చేపగ పాలుకుడిపి। వసుదేవుడును మిమ్ము బట్టి మోదముమీర నాలింగనము జేసి నమస్కరింప॥

గీ॥ నుగ్రసేనునకా రాజ్య మొప్పగట్టి। కుబ్జకు సౌందర్యమిచ్చి కోర్కెదీర్చి। హాయిగా మధుర వెలసి తయ్యనీవు। వి॥ తి॥

సీ॥ భాగవతమిటుంచి భారతమిపుడెంచి పల్కెదనయిదారు పద్యములను। రాజసూయముజూడ రారాజు తమ్ములుగా బోయిమయుడొసగు మాయసభను। దుర్యోధనుడుచూచి దుస్సహానముబొంది పురమునకరుదెంచె పరిభవమున। శకునిమామను బిల్చి జరిగినకథ దెల్పి పాండవులను పరాభవముచేయ।

గీ॥ తెరవుగోరగ శకునియు దెల్పెనిట్లు। జూదమాడియు వారల సొమ్ములన్ని। గొనెదననెనీదుమహిమను గనగలేక। వి॥ తి॥

సీ॥ మామబోధనవిని మరిపాండుపుత్రుల బిలిపించెరారాజు ప్రియముగాను। వచ్చినవారల మెచ్చి జూదమ్మాడ బిలిచెను ధర్మజుక తెరవులేక। ధర్మరాజు శకుని ధైర్యముతో జూద మాడగయతడు సుతుండోడనన్ని। తమ్ములనోడియు తదుపరి తానోడి ద్రౌపదినోడెను ధర్మరాజు।

గీ॥ కౌరవేశ్వరుడంతట కాంక్షమీరి। ద్రౌపదినిబట్టితెమ్మని తమ్ము నంపె। నీదుచెల్లెలయెరుగక నెనరులేక। వి। తి॥

సీ॥ దుర్మార్గమునబోయి దుశ్శాసనుండంత పాంచాలినీడ్చుచు బట్టి తెచ్చి। సభనునిలువబెట్టి సభ్యులుగనుచుండ కోకలొలువసాగె కోపముననును। హాకృష్ణ హాకృష్ణ హాకృష్ణ యనికృష్ణ మొరబె ట్టినక్షయ వరమొసగితి। వరయనీవరమున పరమపతివ్రత వలువనొలువవల్వ మొలుచుచుండ॥

గీ॥ విస్మయముబొందిసభవారు వెసలిరంత। నాంబికేయుకువర ములనతివకొసగె। నీదుకృపచేతపాండవుల్ నెగడుచుండ వి।తి॥

సీ॥ మరలదుర్యోధనుం డరసిపాండవులను బిలిపించి జూదము ప్రీతినాడి। ఓడించివారల నుండనియోగించె వనవాసమ జ్ఞాత వాసముసను। పాండుకుమారులు పాంచాలితోకూడ వెడలిరి కురుపతి ప్రేరణమున। వనమునసత్కథల్ మునులచే వినుచును కాలమునడపించి కడకుమత్స్య॥

గీ॥ రాజ్యమేలెడివిరటుని రచ్చకేగి। కొలువనచ్చటనాప్వరు కుదిరి నారు। నీదుభక్తులుచేయగ నీచసేవ వి। తి॥

సీ॥ పాంచాలిబట్టగభావించుకీచకు బరిమార్చెభీముడుభండనమున। నుత్తరగోగ్రహ ణోత్సాహకౌరవ వీరులదోలెను విజయు డచట। వత్సరముల్ తీర భండనమునకేగి దుశ్శాసనాదుల ద్రుళ్లణంచి। ద్రోణకృపాచార్యదుర్యోధనామల భీష్మకర్ణశకుని వీరవరుల।

గీ॥ భండనమ్మునఁబరిమార్చి పాండుసుతులు। పట్టముగఁగట్టుకొనిరతి
భద్రముగను। నీసహాయముచేఁ గాదె నిరుపమాన। వి॥ తి॥

సీ॥ పాత్రము లెన్నియో భువిని వ్రాయఁగవచ్చు నిన్నుఁబోల్చఁగరాదు
నిక్క మిదియె। భారతమునమరి భాగవతమ్మున రామాయణ
మ్మున వ్రాయఁబడితి। నవవిధభక్తుల సదుపజాలకయున్న నొక
కైనలభియించు నుత్తములకు। వాదభేదములేక వర్ణించిరిభ
ఱించు సూరిజనులకెల్లదారినీవు॥

గీ॥ గాఢబక్తితిపదములు గట్టిగాను। వదలనికనన్ను బ్రోవక వదల
నిన్ను। నిన్నుభజియింపుచుంటిని నిజముగాను। వి॥ తి॥

ఉ॥ నీరజనాభ నన్ను భువి నీచులసేవలుజేయు। మంచిటుగా గూరిచి
నావదే మునిను గోరిభజించెడిభాగ్యమబ్బదే। దారగనంగరా
దుపర దారధనాదులనాసపుర్యవే। సారిహృదబ్జమునఁ గోరక
సాగెనడంపవె వెంకటేశ్వరా॥

సీ॥ చక్కనిమార్గము సాగుటకై యుండ సందులదూరుచు చావ
నేల। వేదాంతులమటంచు వెడగుమాటలనాడి తప్పుత్రోవను
బోవు దాసుఁడొకఁడు। ద్వైతమేగాకయద్వైతమేమనిరిట్టి ప్రబ
లుచునుండెడి భక్తుఁడొకఁడు। మరివిశిష్టాద్వైత మహిమముఖమన
మంచు పోట్లాడువైష్ణవ పురుషుఁడొకఁడు॥

గీ॥ కలియుగంబున స్మరణచే గల్గుముక్తి। యనెడిపెద్దలమాటల నవ్వ
లబెట్టి। పెక్కుపోకలుపోయిన చిక్కనీవు। వి॥ తి॥

సీ॥ చర్మమూసినమరి శల్యములుగలింప మాంసముహరియింప మహిమగల్గి। జీవించిపనీవ సేవలుచేయుచు తరియించిరటమున్న ధన్యులగుచు। నన్నగతప్రాణు లనగనుకలికాల మంతమీమాయను వంతలందె। తెన్నుగానక యేడ్చు దీనులకై కల్కి మూర్తివై రావేల ముద్దుకృష్ణ॥

గీ॥ ధనమునాసించి వర్తకుల్ ధరలుపెంచ। దోపిడులనుచేయించు దొరలునించ। ప్రజలుహీనమునొందుచు పరితపించ। వి। తి।

ఉ॥ పాపముపున్నమిట్టులని పండితవర్యులుదారిజూపినన్। కోపము నాదుచిత్తమున దోసములేమొనరించితో తొలిన్। కోపము లోభమున్ మదము గొబ్బుననన్నిటులాశ్రయించెనా। పాపహ నిన్ను జేరినను బాయవఘంబులు వెంకటేశ్వరా॥

సీ॥ గంజిత్రాగుచునైన కడతేరుదమటన్న నుప్పుకల్లును కొంచెము ప్రియమవచ్చె। కాషాయవస్త్రముల్ గట్టుకొందుమటన్న పీముసూలున కెంతో సెలవువచ్చె। దేశాలవెంబడి తిరుగబోవుదమన్న పోగబండికెంతయో పొగరువచ్చె। నాలిచేష్టలుమాన్ప నటలకింతుమటన్న పోలీసువారిచే పోట్లువచ్చె॥

గీ॥ నెట్లుజీవింతుమోగాక నెరుకపడదు। త్రోవగన్పింపకావక త్రో యతగదు। దీక్షవహియింపనాకోర్కె తీరగలదు। వి॥ తి।

సీ॥ నారికేళీపాక మూరకమేమువిరించి గ్రోలనియ్యనునీకు కుచ్ఛితుల। గూఢపదంబుల గూర్చి బాధినిన్ను జేరబడనియ్యను సుజన రక్ష। కదళీఫలంబుల ఘనపాకముల్ దీసి ద్రాక్షాపాకముల్ గొని

దానగలిపి। కల్యాణమిచ్చెదనాడు కన్యనుగా నిన్ను ధన్యుని జేయు
వే తప్పులనక॥

సీ॥ తెలివి కేదేమియనని నిన్ను దేంచినాను। వ్రాయలేనోటు యున
నిన్ను వ్రాసినాను। శాస్త్రవిధులతో మరి చాలలేను। వి॥ తి॥

ఉ॥ మానవజన్మమెత్తిని మానిక గొల్చుటకు సులభంబునా। మానవ
ముగా వుమాదయును మున్న నలగా గొని విడ్డకంచునో। దానవగ
ర్వసంహారయు దారగుణాకర మారసుందరా। పూని కపట బు
ద్ధియున పూజలు చేయుచు వెంకటేశ్వరా॥

సీ॥ యజ్ఞాది క్రతువుల కథలను వినిపించు ప్రశ్నోత్తరములు పలుకవి
వలె। దానధర్మములను దరిజేరనీయక [illegible]
వారించినాము। సగుణ నిర్గుణములు శాస్త్రములు తెలిపిన సరకు చే
బాటించుచు జరిపినాము। నిజమైన భక్తిని నీవు [illegible]
భక్తుల రక్తిగొనము॥

గీ॥ తప్పు లెన్నగ నీకడ తావు గలదె। దయను బ్రోవవు మేమెటుల్
తారసిలము। విష్ణుమూర్తి లీల తెలియుచు వేడగలము। వి॥ తి॥

సీ॥ కలికాల ప్రజలకు కరుణాశూన్యమటంచు వారల చెల్మి నే వదలి
నాను। భూపులతో పొందు ఫలించదని దూరదేశములను
చేరినాను। బంధుమిత్రులు భార్యాసుతాదుల పై నిన్ను
నమ్మి బాసినాను। దేహము నశ్వరమని తెల్పెడి సత్కథల వినుచు
నీ పదము కై వేడినాను॥

గీ॥ పాలముంచిన నీళ్ళను బుంచినను నీదె భారమటంచును నిలిచి
నాను। బ్రోవవే మనమునిన్ను పొగడలేను। వి॥ లి॥

ఉ॥ నేరములెన్నొ చేసితిని నేరక వానివలంప నేలయో। శ్రీదయా
[illegible] మునిను చాలగ నమ్మితి నన్నునింక టా। నేరిచినావు నీ కథలు
[illegible] ముల్। గొంతు [illegible] కోపము
[illegible]॥

[illegible] లు [illegible] చేసితి [illegible] చేసితిరొన్ని [illegible]
గుచు! [illegible] సాక్ష్యములియ్యవే
[illegible] చేసినయఘ
[illegible] పతితపావనుడని [illegible] చేసినను [illegible]
[illegible]

గీ॥ ఇహసుఖంబులగోరి [illegible] తరం
[illegible] మరలనన్ను। వి॥ లి॥

సీ॥ [illegible] దోస
మేమి [illegible] నిన్ను [illegible] చుచే
[illegible] చేసిన [illegible] ఖేదము నీకున్న
సాదు [illegible] భాగ్యము సంపద బలము రూపము గల్గి భక్తి లేక
న్నను [illegible]॥

గీ॥ ఎంతకరుణాబ్ధి [illegible] దేమి [illegible] మంచి [illegible] సము [illegible] గిన
[illegible] దాని [illegible] నుకిచ్చు [illegible] లేమ! వి॥ లి॥

చ॥ సనకసనందనాదిముని సత్తములై సనుసీదు మర్మముల్। గనుగొన లేరనగ కాలినఖంబుకుబోలనేర్తునే విషయముసత్యవా క్యమును వీడనిభక్తియుగల్గినసజ్జనుల్। పనివడినోల్చుచుండినను బల్కవుగామరి వెంకటేశ్వరా॥

సీ॥ సృష్టివైచిత్ర్యముల్ చూడగభయమొందె జన్మరాహిత్యము సలుపవయ్యా। కనుకష్టములబడి కలుములుగూడబిన దానసౌఖ్య మదేమొ దలపవయ్యా। భోజనమాడగ భువిగలభోగముల్ దుఃఖముచేగాక దొరకవయ్యా। వంతలబడితుది సంతసపడియెడి వారలతోనేను జేరనయ్యా॥

గీ॥ చేపలున్ జెల్లలున్ చెట్లుచీమలాది। జన్మములనన్ని పొందితో సహజముగను। మరల గ్రోయకుమానన్ను బురదలోను। వి॥ తి॥

సీ॥ ప్రత్యక్షముగనీవు బయలుపడకయున్న కలనైనగన్పడి కదలు మయ్యా। కనులారనినుజూడ పనులునీకుండిన మదినైనసతతము మసలవయ్యా। భాగ్యసంపదలిచ్చి పాలింపకున్నను భక్తుడననినో టబల్కవయ్యా। నీసేవలకునేను నిరసనమైనను భక్తులసేవకు బంపుమయ్యా॥

గీ॥ నిన్నుమెప్పించుపనులునే నేరవయ్యా। త్రోవగన్పర్చుగురువులు దోపరయ్యా। వెర్రిపట్టునుబట్టితి విసువనయ్యా। వి॥ తి॥

శా॥ రాధామారశరీరదేవసదయా రాజీవపత్రాక్షమో। హారా హారగభీరనీరకరుణా పారీణహేమాధవా। సారాసారవిచార

మానివినుతా శాంతస్వరూపానసూ। శ్రీరంజిల్లగ బ్రోవవయ్య
దయతో శ్రీవెంకటాద్రీశ్వరా॥

సీ॥ గజరాజు ప్రహ్లాద ఘనభక్తులట్టుల దీక్షవహించినీక దెలియ
లేను। నారదతుంబుర చారణులట్టుల గానముచేనిన్ను గాంచ
లేను। సిబిబలిప్రముఖుల నేతలవలెఘన దానములజేసి దా
టలేను। కాళిదాసాదిసత్ కవులతీరవమంచి కబ్బములసంగనే
కవినిగాను॥

గీ॥ మానవుండజ్ఞానహీనుడ నున్నవలను। నన్ను బ్రోచుటయేకీర్తి
నమ్మనలెను। వెయ్యిమాటలికేలనిక విడువబోను। వి॥ తి॥

సీ॥ శతపద్యములువ్రాసి శతకమర్పించితిక గణయతిప్రాసముల్ గణ
నలేక। నీమహిమలన్నియు నేర్చివ్రాయంగనే బాలుడభక్తిని
వ్రాసినాడ। కొతుజగన్నాథ రాయుడుమరిసత్య మాంబయు
పాత్రము నాధరించి। నీకుసమర్పింప నిర్ణయించుమనిబల్క వ్రా
సితి నెట్టకటో వరుసలేక॥

గీ॥ గావకరుణించిగొనుదీని కమలనేత్ర। బ్రోవుమీదంపతులకొక్క
పుత్రునిచ్చి। సూరిదాసునకీయుము సుగతిసుమతి। వి॥ తి॥

మత్తకోకిల॥ సోమయాజికులాబ్ధిభూవణ సుభద్రాంబమనోహర। శో
మశేఖరసద్గుణాకర సూరిజనసుభూసుర। నీమముగ
నేనిచ్చుసత్కృతి నీమనంబుననుంచర। కామితార్థము
లిచ్చినీదగు కన్నపుత్రునిగావర॥

గీ॥ సోమయాజులకులమున సోమశేఖ। రాఖ్యునకునుబ్బమాంబకు
నవనిబుట్టి సత్కథల్ వ్రాయబూనితి సాహసమున। సూరిదా
సాఖ్యుడనునేను సుజనులార॥

కం॥ మంగళము వెంకటేశ్వర। మంగళ మలివేలమంగ మానసచోర।
మంగళము సద్విచార। మంగళహారతులనందు మావగధీరా॥

ఇది శ్రీ విజయనగర మహారాజాస్థాన నాట్యాలయ కవీశ్వరుండగు సోమయాజుల సూరిదాసకవిచే రపంపబడిన శ్రీ తిరుపతివెంకటేశ్వరకళ్యాణామృతము సర్వము సంపూర్ణము. శ్రీశ్రీశ్రీ



తిరుపతి వెంకటేశ్వర కృతులు.

సింధూరారాగము ఆదితాళము.

ప॥ భజో భజో భజో భజో రే। హే మానస ॥భ॥

అ॥ భజన చేయకను భవభయములు మది బాయు టెటులనో మనస। సుజనజీవనుం డగు శ్రీలోలుని। సుమతి మీరగను గొలుచుచుండవే। భ॥

చ॥ హరిహరవిరించు లందరు నైనను। యుగయుగాల నే విధిని। పరమభాగవతు లైనను చెంతల పడయ కిసెగిరె। పరమపదమునకు భ॥

శ్రీయలివేల్ మంగ। చిత్తవనభృంగుగా శ్రీతిరుపతిపురవాసుగా మా యనుబడు సూరిదాసుని బ్రోచిన వాన్య చరితు శ్రీ వెంకటేశ్వరుని భ॥

నాధనామక్రియ। త్రిశ్రగతి.

ప॥ యాదవకులభూషణ నవనీతచోరుడ॥

అ॥ పాదమేల రారా చిన్ని బాలకృష్ణుడా ॥యా॥

చ॥ వెన్న కొంగ। సన్న తాంగ। వేడుకొంటిరా। కన్నతల్లి కాంక్ష

మాని। కరుణజూడరా ॥యా॥ మారజనక మారుబలుక। వేరసుందరా। గోరుకొంటి రారమ్మంటి। కోపమేలరా ॥యా॥ తిరుపతిపురవాసయూశ। దీనపోషక। శరణుశరణు వెంకటేశ। సర్వనాయక ॥యా॥ ధరనుసోమయాజులసూరి। దాసపోషక। తరమెనిన్ను పొగడ నుదుదయనాపై లేక ॥యా॥

కాఫీరాగము। చతురస్యగతి.

ప॥ రాజలలామారార్రారామా। రణరంగభీమ ॥రా॥

అ॥ రాజితకోమలగాత్రా। కమలనేత్రా। రావణమద సంహారణా। రఘుకులపావనా। రాజీవాసను జనక। జనక। జనక। మనుపక ॥రా॥

చ॥ శ్రీజానకీప్రాణేశాయీశా। క్షేమంకరంవరధీరా। యీజగమంత యునీ। వేలుటగనిసేనీ। పూజలుచేగాని। నేజయ కుంద। నేరముకుంద। శ్రీగోవింద। రక్షింప। సిక్షించ నీవేనీవే। నిక్కంబికనిటు ॥రా॥ తిరుపతిపురవరవెంకటరమణా। దీనావనమృదుగాత్రా। కరుణనుగొనుశేషి। శరణము చేసితిని। దరశనమిడుదవని। కరివరపోషా। ఘనవరవేషా। సురగణభూషా। పరమేశ। భవనాశ। దేవా। బ్రోవా। రావా। బిరబిర ॥రా॥ శ్రీసుందరకారా। సుకుమార। సురవర। సుపవర। సుభాంగసుజనహిత। సుమతీ। సుగతీ। సోమయాజుల। సూరిదాస। పోషణ। సూగుణభూషణఘనమన ॥రా॥

యదుకులకాంభోజ। చతురస్యగతి.

ప॥ సనము। హృదయ। సమయముసిదేనయ్యా। ముదముననన్నుబ్రోవ। ముద్దుబాలకృష్ణయ్యా ॥స॥ గోపికానాయక। గోపగించవోకిక। నీపదధ్యానం బొసగి। నేర్పుననన్నేలక ॥స॥ వందన। మాదున। వాసుదేవనందన। యింద్రిరరమణగో। వింద భక్తచందన ॥స॥ కరుణా। భరణా। కరిరాజపాలన। శరణనివేడినను। దరిజేర్చవేమిర ॥స॥ తిరుపతి। పురపతి। వరశ్రీవెంకటచల

తాళి। కరుణాకర శ్రీవెంకటరమణా। గావుమనను సమ్మతి ॥స॥ రావణా। వంశ నా। రఘుకులపావన। గావరావసూరిదాస। కవిమనోరంజనా ॥స॥

కాఫీ। త్రిశ్రగతి.

ప॥ వెంకటాద్రివాస। హే వినుతవాక్విలాస। సంకటములు దీర్చి బ్రోవు సానుమనోల్లాస ॥వెం॥ ఏడుకొండలవాడ। నిన్నే మనందు ప్రోడ। జోడు లేనివాడ। నీజాడ తెలియు జేడ ॥వెం॥ ఈశ శ్రీనివాస। గాత్రకాంతిద్యో లాస। వాసవాదిసకలదేవ వందితజగదీశ ॥వెం॥ తిరుపతిపురధీశ। దివ్య మంగళవేష। ధరవరసోమయాజులసూరి। దాసహృదయభూషా ॥వెం॥

బేహాగ్। త్రిశ్రగతి.

ప॥ శ్రీవెంకటరమణ। సంకటహరణ। వెతలబాప వేల్పశ్రీ ॥వెం॥

అ॥ పంకజనేత్ర। శుభచరిత్ర। పన్నగారివాహన। పరమపురుష। శ్రీని వాస। భవవినాశ। సుజనపోష ॥వెం॥ మారజనక। మారుబలుక। వేర వెం కటేశ్వర। నీరజాక్ష। విశాలవక్ష। నీవేరక్ష। కుజనశిక్ష ॥వెం॥ సోమయా జులవంశ్యుడైన। సూరిదాసపోషణా। శ్యామలాంగ। దురితభంగ। కస్తూరిరంగ కరుణాంతరంగ ॥వెం॥

హిందూస్తాని తోడి। చతురస్రగతి.

ప॥ దశరథరాజకుమార। రఘువీరా ॥ద॥

అ॥ దశముఖమర్దన। దానవభంజన। పశుపతినుతఘన। పంకజలోచన ॥ద॥

చ॥ తపసిజన్నమును గావ వేగమల। తాటకినిలబడకొట్టి। శివవిల్లు తుని యజైనట్టి। వార్తనువిని జనకుడు వినయముగా తన। ఘనకన్యానొసగ। గొనినవాడవుర ॥ద॥ తలితండ్రులచే శలవువడసి వరతపసివేషములు దాల్చి। సీతను తమ్మునిదరి చేర్చి। ఘోరదనుజులను బట్టిజీల్చి। యాబలుల గు ఖరదూషణులనుగూల్చిన। బలశాలివనుచు। బ్రతిగూలిత్రినిను ॥ద॥ దీనజనావనదిక్కు లేదనుచు। ధ్యానించినవినవేర। సీతనయునివాలెనన్నే

శావన। చతురస్యగతి.

లర శ్రీవరయనుమానింపక రారా। వరయనకు లేశ్వరత్యంతదయాకర। ధన్యచరితసూరి। దాసుని బ్రోవర 'ద॥

రామా। రఘువంశజలార్ణవసోమ। రాజీవదళేణ ॥రా॥ రమా మనోహర। రక్కసమదహ[illegible] రమ్యానమ్మితినుమ్మాసుందర ॥రా॥ సూ రా। సురవందితసుకుమారా। కరుణాకర గావదేరా నా నేరములెన్న కురా। నారదనుతసీదరిజేక్కమునను। సారరహిత సంసారము బాపర। ॥రా॥ నీపాదంబుల ప్రాపు జేరితిని నాపాపంబులు బాపుముర। శాపా దరహితాంతజా నీదాపునను ంటిని వరమకుర। కోపమేలరా కోర్కెలు దీర్చ గనీపజ్జను నేనిలచితిర। నీ భజనను నే। శాయనురా। పేలనురఘుపీ రా। గోపాలుడనినగోరితిర। ఆపద బాప్రముధీర। నీపాలైతిని నిజమో రఘురామా ॥రా॥ శ్రీ। వాణీశ। గిరీశ। సురేస। గణేశనుత। భాసు రాంగ। శ్రీవెంకటరమణా। వాసిగ శ్రీసూరిదాసునిగావర ॥రా॥

ధన్యాసి। ఆది.

ప॥ జయ జయ తిరుపతిపురవాస। జయ జయ జయ శ్రీతపోష।

అ॥ జయ జయ జయ జయకౌస్తుభమణిభూష। జయ జయ జయ। సన్నుతదశవేష ॥జ॥ మి॥ భయవిదూరపాపహరకేశవ। పద్మనాభదా మోదరకష్ణా। జయముమీర వరములొసగి బ్రోవవు। న్యాయమార శ్రీ వెంకటరమణా ॥జ॥ చ॥ శ్రీవెంకటచలపతినా కేగతి। జూపెదవ్రాయిక సుమతి। భావించితినా వాడవునీవని। పాలించుముననుసమ్మతి। మి॥ చేవ లేదసూరిదాసకవినిక। బ్రోషరాదనీచేతగానిదెంచ। గావుమనుచుయలి వేలమంగతో। కరుణమీరనావినతుదెల్పుముర ॥జ॥

మంగళహారతి। సురట। అట.

దశరథనందన। దానవభంజన। పశుపతినుతఘన। పద్మపా

వన। దశవేషధారుడ। తామరసాక్షుడ। దశముఖహరుడ। శంక్రినాపాద॥మంగళం మంగళం। శ్రీవెంకటేశ ॥మం॥ మారజనకసుతు। సూకసుందరాకార। పారసారవి। చారవిహారా। మేరునగసమధీ। రమందరధర। నారదాదిముని। జనోద్ధారా ॥మం॥ తిరుపతిపురవాస। దీనజనపోష। పరమపావనయాశ। పాపవినాస। ధరనుసోమయాజులసూరిదాసుని। దరిజేర్చిబ్రోచిన। దాతాలక్ష్మీశ। మంగళం మంగళం। శ్రీవెంకటేశమంగళం మంగళం॥

మంగళహారతి.

మంగళహారతులివ్వరె। మంగళమూర్తికిపొంగుచును। అంగనామణులందరును। రంగుగహరిసంగతులంచెలంగుచువర్ణించుచును ॥మం॥ మారకోటిసుందరునాకు। సారసారవిచారునకు। మేరునగసమధీరునకు। నారీగణులారా తుంబురనారదాదివినుతునకు ॥మం॥ దశరథతనయునకు। దశముఖమదసంహారునకు। దాసజనపరిపాలునకు। పశుపతివినుతునకు। పంకజాక్షులారమీరు ॥మం॥ సారసదళనేత్రునకు। సాధుజనమనోల్లాసునకు। సూరిదాసవినుతునకు। సూరిజనావనునకు। సుందరాంగులారమీరు ॥మంగళ॥

జోలపాట.

జోలపాడెదనీకుసద్భక్తులాల। ఆలకించవదేల బాలగోపాల ॥జోజో॥ కమలలోచననీదుకనుతెర్రబారె। సమయమనిసఖులునీసన్నిధినిజేరె। అమరగణములుజనుటకాజ్ఞలనుగోరె। విమలచారితరాత్రివేళ బహుమీరె ॥జోజో॥ హంసతూలికతల్పమందుశయనించి। హాయిగానిద్రించుమాటచాలించి। కంసమర్దననీదుకరుణజూపించి। సంశయించకపరమసౌఖ్యములమించి ॥జోజో॥ నారదతుంబురులనాట్యంబులణగె। శారదవీణెతోసత్యపురికరిగె। తిరుగనుపదిరెండు ఘంటలవిశ్రామాగె। సూరిదాసునిజోలస్తుతులు ధరవెలగె ॥జోజో॥

1097H